

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

నిజామాబాద్

కామారెడ్డి

సోమవారం 10 నవంబర్ 2025 4 పేజీలు

సూర్య www.suryaa.com 19వ వసంతంలోకి


### డ్రంక్ అండ్ డ్రైవ్ కాదు

# డ్రంక్ అండ్ డెత్ డ్రైవ్



**సూర్య వేల్పూర్**

మద్యం సేవించి వాహనాన్ని నడపరాదు అనేది పాత పదంగా మారుస్తున్నారు మందుబాబులు. ఇప్పుడు మద్యం సేవించి మరణం వైపు ప్రయాణం అనేది కొత్త నానుడినీ తీసుకు వస్తున్నారు. పోలీస్ శాఖ మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై ఉక్కు పాదం మోపి జైల్లో కి తరలిస్తున్నప్పటికిని మందుబాబులలో ఎలాంటి మార్పులు రాకపోవడం విస్మయానికి గురిచేస్తుంది. పోలీసులు మన రక్షణ కొరకే ఈ విషయాన్ని మనకు చెప్తున్నారనే విషయాన్ని పేడచెవిన పెట్టి మద్యం సేవించి వాహనాలు నడిపి మరణం వైపు ప్రయాణం చేస్తున్నారు .ఇంటి పెద్ద మరణించినట్ల యితే కుటుంబం వీధిపాలవుతుందన్న విషయం మరిచి మద్యం మత్తులో తూలనాడుతూ తమ కుటుంబాలను రోడ్డుపాలు చేస్తున్నారు. జాతీయ రహదారి 63 నంబర్ పైన పెర్కిట్ నుండి కమ్మర్పల్లి వరకు దాబా




హెూటళ్లలో మద్యం సేవిస్తూ మధ్యాహ్నం రాత్రి వేళలో ప్రయాణాలు చేస్తూ తమ జీవితాలను చేజేతుల నాశనం చేసుకుంటున్నారు. యువకులు హెల్మెట్ లేకుండా అలాగే మత్తు పదార్థాలు సేవిస్తూ ద్విచక్ర వాహనాలపై పరిమితికి మించి నిబంధనలకు విరుద్ధంగా ప్రయాణం చేస్తూ వాహనంపై విన్యాసాలు చేస్తూ ప్రాణాలు గాలిలో కలవడంతో కన్నా పేగు ఎంత తల్లడిల్లుతుంది అన్న విషయం అర్థం కాదు. మొదట్లో సిపి సాయి చైతన్య కఠినమైన నిబంధనలు అమలు చేసి మద్యం సేవించిన వారిని అలాగే దాబా హెూటలలో మద్యం నిషేధిస్తూ ఉక్కు పాదం మోపారు అయినప్పటికీ ప్రజల్లో మార్పు రాకపోవడం సిగ్గుచేయటం చెప్పవచ్చు హెల్మెట్ లేదు వాహనం నలపరాధ అనే విషయాన్ని కూడా ప్రజలు గమనించకపోవడం చాలా ఆస్యాస్పదంగా ఉంది. సంబంధిత శాఖల వారు ఎన్ని రకాల ప్రయత్నాలు చేసినా వారించిన ప్రజల్లో మార్పు రాకపోవడం అనేది మన విజ్ఞతకే వదిలివేస్తున్నట్లుగా చెప్పకనే చెప్పినట్లు కనిపిస్తుంది. ఒక కుటుంబ పెద్ద మరణం రెండు తరాలకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తుందని విషయం ప్రజలు గమనించినంతవరకు చేసేదేమీ లేదని భావించవచ్చు పోలీస్ శాఖ ఇంకొన్ని కఠినమైన చర్యలు తీసుకుని దీనికి అడ్డుకట్ట వేయనట్లయితే మృత్యు ద్వారాలు తెరిచినట్టుగానే ఉంటుందని అంటున్నారు. కఠినకరమైన నిబంధనలను తీసుకువచ్చి ఎలాంటి పైరవీలకు తలగకుండా కఠిన శిక్షలను అమలు చేసినట్లయితే దీనిని కొంతమేర తగ్గించిన వారవుతారు. అదే విధంగా నేషనల్ హైవే పైన సరైన మతం చేయకపోవడం కూడా ఈ మరణాలకు కారణం కూడా అని చెప్పవచ్చు. ఏది ఏమైనాప్పటికీ అన్ని రకాల అధికారులు సమన్వయపరచుకొని ప్రజలను కాపాడాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని చెప్పవచ్చు.

### ఒకపక్క నాటుతున్నారు

# మరోపక్క నరికేస్తున్నారు

## - పర్యావరణ పరిరక్షణకి గొడ్డలి పోటు

**సూర్య వేల్పూర్**

వేల్పూర్ మండలం పడగల్ నుండి ఎక్స్ రోడ్డు వరకు హరితహారం లో భాగంగా మొక్కలు నాటిన అనంతరం అవి వృక్షాలుగా మారి పర్యావరణానికి ఎంతో ఉపయోగకరంగా ఉండేవి. అట్టి వృక్షాలను ఏలాంటి అనుమతులు లేకుండానే నరికి వేశారు .పచ్చని చెట్లు ప్రగతికి మెట్టు అను నినాదాన్ని రంపపు కోతకు గురి చేస్తున్నారు. చెట్లను పెంచాలని పర్యావరణాన్ని పరిరక్షించాలని ఒకపక్క ప్రభుత్వాలు విస్తృతంగా ప్రచారం చేస్తున్నప్పటికిని దాన్ని విడిచి పెట్టి వృక్షాలను నరికి వేస్తున్నారు. ఈ విషయంపై సంబంధిత అధికా రులు అవగాహన కల్పించకపోవడం సరైన చర్యలు తీసుకోకపోవడం వల్ల ఇష్టారీతిన వ్యవహరిస్తూ వృక్షా లను కోసి తరలిస్తున్నారు. నాటిన మొక్కను కాపాడేలా చర్యలు తీసుకోవడానికి లెక్కపెట్టి మరి వృక్షాలను పెంచు తున్న సమయంలో నరికివేత కార్యక్రమం కొనసాగుతూనే ఉంది. ప్రభుత్వ అనుమతులు తీసుకొని చెట్లను దేనికైనా అంతరాయం కలిగినట్లయితే తొలగిం చడంలో మంచి ఉద్దేశం ఉంటుందని కానీ ఎలాంటి అనుమతులు లేకుండా చెట్లను(మిగతా 2లో)



## శ్రీ మహాలక్ష్మి అమ్మవారి బోనాల పండుగలో పాల్గొన్న ఎమ్మెల్యే

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

2లో



### రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా

## నిజామాబాద్‌లో పథ సంచలన్ ఘనంగా నిర్వహణ

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

2లో





## రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా

# నిజామాబాద్‌లో పథ సంచలన్ ఘనంగా నిర్వహణ

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (%=ూా%) స్థాపనకు 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా దేశవ్యాప్తంగా జరుగుతున్న శతాబ్ది ఉత్సవాలలో భాగంగా, నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఇందూర్ నగర శాఖ ఆధ్వర్యంలో పథ సంచలన్ కార్యక్రమం ఈ రోజు ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఇందూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ ప్రత్యేక అతిథిగా పాల్గొని, స్వయంసేవకులతో కలిసి పట్టణంలోని పలు కాలనీల గుండా సాగిన పథ సంచలన్‌లో నడిచి, దేశభక్తి నినాదాలతో ప్రజల్లో ఉత్సాహం నింపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ:- దేశ సేవలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ పాత్ర ఎంతో కీలకం. ప్రతి విపత్తు సమయంలో ు సహజమైనా, సామాజికమైనా ు స్వయంసేవకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సేవలు అందిస్తున్నారు. సమాజ నిర్మాణంలో, సాంస్కృతిక విలువల పరిరక్షణలో %=ూా% అత్యంత ప్రాధాన్యమైన పాత్ర పోషిస్తోంది," అని అన్నారు. పథ సంచలన్‌లో పెద్ద సంఖ్యలో స్వయంసేవకులు పట్టణ వీధుల్లో క్రమశిక్షణతో ప్రదర్శన నిర్వహించారు. దేశభక్తి గీతాలు, నినాదాలతో నగరం ఉత్సాహభరిత వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో ఇందూర్ నగర స్వయంసేవకులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ మహాలక్ష్మి అమ్మవారి బోనాల పండుగ లో పాల్గొన్న ఎమ్మెల్యే

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



19వ డివిజన్‌లో శ్రీ మహాలక్ష్మి ఆధ్వర్యంలోఅమ్మవారి బోనాల పండుగ భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించబడింది. ఈ వేడుకకు ఇందూర్ శాసనసభ్యులు దన్ పాల్ సూర్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై భక్తిపూర్వకంగా బోనం ఎత్తుకొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్ పాల్ మాట్లాడుతూ "మహాలక్ష్మి అమ్మవారి బోనాలు తెలంగాణ సాంప్రదాయ సంస్కృతికి అద్దం పడుతున్నాయి. ప్రజల ఐకమత్యం, భక్తి, సాంస్కృతిక విలువలకు ప్రతీకగా నిలిచే ఈ పండుగలను మనందరం భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ," అని తెలిపారు. ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మహిళలు బోనాలు సమర్పించి అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రాంతమంతా భక్తి సందడితో నిండింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు నాగోల్ల రవి , బిజెపి నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగోల్ల లక్ష్మీనారాయణ, కంటేశ్వర్ మండల ప్రధాన కార్యదర్శి మేకల సాయి ప్రవీణ్ , ఎల్లమ్మ తల్లి మండల ప్రధాన కార్యదర్శి బెండ ప్రసాద్ , బిజెపి నాయకులు గుండు రవి గారు, సాయిరాం, సాయిలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నరు.


## పాస్ పోర్ట్ పోయినది

సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా నా పేరు బోయిని శ్రీనివాస్ తండ్రి పేరు: భూమయ్య అను నేను ఇ.నెం. 2-1/7, తలమడ్ల, రాజంపేట మండలం, కామారెడ్డి జిల్లా ప్రాంతంలో నివాసం ఉంటున్నాను. తేదీ 15/08/2025 రోజున తలమడ్ల నుండి కామారెడ్డి టౌన్ వరకు టూ వీలర్ పై ప్రయాణిస్తున్న సందర్భంలో P5755401 నెంబర్ గల నా యొక్క పాస్ పోర్టు ఎక్కడనో పడిపోయింది. కావున పైన పేర్కొన్న నా యొక్క పాస్ పోర్టు ఎవరికైనా దొరికితే ఈ క్రింద పేర్కొన్న నా అడ్రస్ లో ఇవ్వగలరు.

**బోయిని శ్రీనివాస్**
**తండ్రి పేరు: బ్రహ్మయ్య**
**ఇ.నెం.2-1/7, తలమడ్ల,**
**రాజంపేట మండలం,కామారెడ్డి జిల్లా**
**ఫోన్.నెం.7569201925**



## గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడ మైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైములతో సూర్య దినపత్రికకు ఏ విధమయిన సంబంధం లేదు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.


## జిల్లా స్థాయి ఇన్స్పైర్ & సైన్స్ ఫెయిర్ ప్రదర్శన

**సూర్య బోధన్**

నిజామాబాద్ జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఇన్స్పైర్ (2024-25) మరియు సైన్స్ ఎగ్జిబిషన్ (2025-26) ప్రదర్శనలు నవంబర్ 23 నుండి 25 వరకు బోధన్‌లోని విజయ మేరీ పాఠశాలలో నిర్వహించబడనున్నాయి. ఈ ప్రదర్శనలు ఎస్సీఈఆర్టీ మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి పి. అశోక్ తెలిపారు. జిల్లాలోని అన్ని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తమ విద్యార్థులను సబ్ థీమ్స్‌కి అనుగుణంగా ప్రదర్శనలో పాల్గొనేలా ప్రోత్సహించాలని సూచించారు. 6వ తరగతి నుండి 8వ తరగతి వరకు జూనియర్ విభాగం, 9వ నుండి 12వ తరగతి వరకు సీనియర్ విభాగంగా విభజించి ప్రదర్శనలు నిర్వహించబడతాయి. ఇన్స్పైర్ అవార్డు 2024-25 కోసం జిల్లాలో 119 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. వారి ఖాతాలలో రూ. 10,000 చొప్పున జమ చేయబడిరది. ఈ విద్యార్థులు కూడా సైన్స్ ఫెయిర్‌లో పాల్గొననున్నారు. విద్యార్థులు సామాజిక ప్రయోజనకరమైన సైన్స్ మోడల్స్ రూపొందించి ప్రదర్శనలో చురుకుగా పాల్గొనాలని అధికారులు సూచించారు.

## రైతు సమస్యలపై ఎమ్మెల్యే స్పందించరా..

**సూర్య- నవీపేట్**

రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై స్థానిక ఎమ్మెల్యే స్పందించాలని సిపిఎం డిమాండ్ చేసింది. మండల కేంద్రంలో ఆదివారం ఇరగొట్టు ఒడ్డెన్న అధ్యక్షతన ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి నాయక్ వాడి శ్రీనివాస్ మాట్లాడుతూ. తడిసిన ధాన్యాన్ని వెంటనే ప్రభుత్వం కొనుగోలు చేయాలని, అకాల వర్షాల వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతాంగానికి పరిష్కార మార్గం చూపాలని అన్నారు. కమిషన్ల పేరుతో కోత మిషన్లు, తరుగు పేరుతో రైస్ మిల్లర్ల దోపిడిని నివారించాలని కోరినారు. సంబంధిత అధికారుల పర్యవేక్షణ లోపం వల్లనే ఇలా జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. 60 శాతం దాన్యం కొనుగోలు జరగలేదని, కొనుగోలు కేంద్రం వారు వెంటనే వేగవంతం చేయాలని సూచించారు. ఈ సమస్యలపై స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ ముఖ్య సలహాదారులైన సుదర్శన్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూపి పరిష్కరించాలని లేనియెడల రైతులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కన్వీనర్ పి వసంత్, మహిళా సంఘం నాయకురాలు సావిత్రి, ఆవాస్, షేక్ మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.



## నేడు బాగిర్తిపల్లికి ఎమ్మెల్యే కెవిఆర్ రాక

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని బాగిర్తిపల్లికి నేడు సోమవారం ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి రానున్నట్లు భారతీయ జనతా పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గంగయ్యగారి యాదగిరి చెప్పారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ గ్రామంలో నూతనంగా నిర్మించిన శివాలయంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలకు ఎమ్మెల్యే హాజరుకానున్నట్లు, పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని ఆయన కోరారు

## గువ్వ బుచ్చయ్య ఆశయ సాధనకు కృషి చేయాలి

**సూర్య- బిక్కనూర్**



ముదిరాజ్ సంఘ సభ్యుల అభ్యున్నతికి ఎనలేని సేవలు చేసిన స్వర్గీయ గువ్వ బుచ్చయ్య ఆశయ సాధనకు ముదిరాజ్ సంఘ సభ్యులు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని,జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు డాక్టర్ బట్టు విట్టల్ చెప్పారు. ఆదివారం మండలంలోని జంగంపల్లిలో ఏర్పాటుచేసిన గువ్వ బుచ్చయ్య సంతాప సభలో ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నంద రమేష్,జంగంపల్లి ముదిరాజ్ సదర్ సంఘ అధ్యక్షుడు చిట్టబోయిన సిద్ధరాములు,సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## ఘనంగా ముత్యాలమ్మ బోనాల పండుగ

**సూర్య రెంజల్**

శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ ఆలయ ఐదో వార్షికోత్సవం సందర్భంగా ఘనంగా బోనాల పండుగ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆదివారం మండల కేంద్రంలో గ్రామ దేవత అయినటువంటి శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారికి ఉదయం నుండి అభిషేకాలు, పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని వేద పండితుల మంత్రోచ్ఛరణల ద్వారా పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అమ్మవారికి బోనాల పండుగను పురస్కరించుకొని గ్రామంలోని ఆయా కులాల ఆధ్వర్యంలో బోనాలను తీసి, అమ్మవారికి నైవేద్యం సమర్పించి, ఏటలను బలి చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని వివిధ కులాల పెద్ద మనుషులు, ముత్యాలమ్మ ఆలయ కమిటీ నిర్వాహకులు, సభ్యులు, దంపతులు, మహిళలు భక్తులు పాల్గొన్నారు.



## ఒకపక్క నాటుతున్నారు మరోపక్క నరికేస్తున్నారు

**(మొదటి పేజీ తరువాయి)**

తొలగించడం అనేది చాలా బాధాకరమైన విషయం. నర్సరీల ద్వారా విత్తనాలు నాటి చిన్న మొక్కలను వృక్షాలుగా పెంచడానికి ఎన్నో ప్రయత్నాలు చేస్తు అవి వృక్షాలుగా మారిన అనంతరం రంపపు కోతకు గురవుతున్నాయి. ఇకనైనా అధికారులు దృష్టి సారించి రంపపు కోత బారి నుండి కాపాడాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది. ఈ కోతలపై చర్యలు తీసుకొని భారీ జరిమానాలు విధించినట్లయితే చెట్లను కాపాడిన వారు అవుతారనీ పర్యావరణ పరిరక్షణ కొరకై ప్రయత్నాలు చేసిన వారు అవుతారని పలువురు అభిప్రాయపడుతున్నారు.



## కామారెడ్డిలో ఆర్ఎస్ఎస్ భారీ ర్యాలీ

**సూర్య కామారెడ్డి టౌన్**

కామారెడ్డి పట్టణంలో భారీ సంఖ్యలో ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు శాసనసభ్యులు తాటిపల్లి వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని అన్ని వీధుల గుండా ప్రధాన రహదారిపైకి రావడంతో పెద్ద సంఖ్యలో ఆర్ఎస్ఎస్ కార్యకర్తల ఒక క్రమ పద్ధతిలో పట్టణంలో ర్యాలీని భారీ ఎత్తున కొనసాగించారు. ఈ కార్యక్రమంలో రమణారెడ్డి తో పాటు రాష్ట్రస్థాయి ఆర్ఎస్ఎస్ ప్రముఖులు ,జిల్లా ప్రముఖులు, పలువురు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని పోతాయిపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ చదువుకున్న 2006-07 సంవత్సరం నుండి 2020 సంవత్సరం 10 వ తరగతి బ్యాచ్ పూర్వవిద్యార్థులు ఘనంగా ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. ఆదివారం వారు చదువుకున్న పాఠశాలలో వారికి విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు శాలువలతో ఘనంగా సత్కరించారు. 10 వ తరగతిలో చేసిన చిలిపి పనులు,ఆ మధుర జ్ఞాపకాలను నెమరు వేస్కుంటు ఒకరికొకరు ఆత్మీయంగా పలకరించుకొని ఉత్సాహంగా గడిపారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో ఉపధ్యాయులు ఎస్సారెస్పీ రావు,కృష్ణరావు,విజయ్ కుమార్, శ్రీనివాస్,సంతోష్ రెడ్డి,లక్ష్మణ్, నరసింహ,తోపాటు పూర్వ విద్యార్థులు అల్లూరి,నవీన్, రాజు,మహేష్, రాజు,సూరి,( శీను,రజిత,మమత, అనిత,గౌతమి, అశ్విని, గంగమణి ,బాలమణి,14 బ్యాచ్ ల పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# జాతీయ న్యాయ సేవ దినోత్సవ అవగాహన సదస్సు

**- ఎస్సై బొజ్జ మహేష్, అడ్వకేట్ పండరి**

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి ఎస్సీ సంక్షేమ బాలికల హాస్టల్,లో హైకోర్టు ఉత్తర్వుల మేరకు, జాతీయ న్యాయ సేవ దినోత్సవం సందర్భంగా ఎస్సీ సంక్షేమ బాలికల హాస్టల్ లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా బాలికలకు చట్టపరమైన హక్కులు, మహిళా రక్షణ చట్టాలు, ఉచిత న్యాయసహాయం పొందే మార్గాలు హెల్ప్‌లైన్ సేవల గురించి వివరించా రు.ఈ అవగాహన సదస్సులో అడ్వకేట్ పద్మ పండరి,



ఎస్సై బి. మహేష్, మాట్లాడుతూ , విద్యార్థులకు చట్టపరమైన అవగాహన కల్పిం చారు. మహిళలపై హింస, గృహహింస, వరక ట్న వేధింపుల నివారణ, ఫిర్యాదు విధానాలపై సమగ్రమైన సూచనలు ఇచ్చారు. విద్యార్థులు తమ చట్టపరమైన హక్కులపై అవగాహనతో ముందుకు సాగి, ఎలాంటి సమస్యలు ఎదురైనా భయపడకుండా సంబంధిత అధికారులను సంప్రదించాలని సూచించారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో న్యాయ చైతన్యం పెంపొంది మహిళా శక్తీకరణకు దోహదపడుతు ందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక లింగమయ్య, హాస్టల్ వార్డెన్ శారద, కోర్టు టైపిస్ట్ రాజమోహన్, విద్యార్థినిలు పాల్గొన్నారు

## అనారోగ్య వ్యక్తి కుటుంబానికి మానవతా సహాయం

**సూర్య బోధన్**

నిజామాబాద్ జిల్లా బోధన్ మండలం పెగడపల్లి గ్రామానికి చెందిన రెంజర్ల పోశెట్టి కుటుంబం తీవ్ర అనారోగ్యంతో జీవన పోరాటం చేస్తున్నాడు. ఆర్థిక ఇబ్బందులతో చికిత్స ఖర్చులు భరించలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పోశెట్టి కుటుంబానికి గ్రామ మాజీ సర్పంచ్ మద్ది సాయిలు కుమారులు మద్ది అశోక్ సహోదరులు మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి రూ. 10,000 ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్భంగా వారితో పాటు గ్రామ పెద్దలు పాల్గొని కుటుంబాన్ని పరామర్శించి ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న కుటుంబానికి మెరుగైన వైద్యం అందేందుకు అందరూ కలిసికట్టుగా సహాయం చేయాలని పిలుపునిచ్చారు. ఈ బాధిత కుటుంబానికి సహాయం అందించాలని అనుకునే దాతలు జలగిరి సంజీవ్ – 90595 95825 సంప్రదించవచ్చు అని తెలిపారు.

## జూదరులను పట్టుకున్న పోలీసులు

**సూర్య ఎల్లారెడ్డి**

విశ్వసనీయమైన సమాచారం ఆధారంగా ఎల్లారెడ్డి ఎస్సై బొజ్జ మహేష్ ఆధ్వర్యంలో ఆదివారం పోలీసులు బ్రహ్మణపల్లి గ్రామ పరిసర ప్రాంతంలో దాడి నిర్వహించి, జూదం ఆడుతున్న కొంతమందిని పట్టుకున్నారు. ఈ దాడిలో నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుండి రూ.12,510/- నగదు, నాలుగు మొబైల్ ఫోన్లు, మూడు మోటార్ సైకిళ్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై సంబంధిత చట్టపరమైన సెక్షన్ల ప్రకారం తెలంగాణ గేమింగ్ చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.ప్రజలు ఇలాంటి అక్రమ జూద కార్యకలాపాలలో పాల్గొనకుండా ఉండాలని, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలని ఎల్లారెడ్డి ఎస్సై బొజ్జ మహేష్ తెలిపారు.

## వికలాంగుల సంఘం ఏర్పాటు

**సూర్య రాజంపేట**



రాజంపేట మండల కేంద్రంలో వికలాంగుల సంఘాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. దివ్యాంగ సభ్యులు ఏకగ్రీవంగా గజ్జెల రాజును మండల అధ్యక్షుడిగా ఎన్నుకోగా, ఉపాధ్యక్షులుగా బంజే రాజు, మొఖందం ఆంజనేయులు, కోశాధికారిగా మార్గం సాయిలు, కార్యదర్శిగా ర్యానబోయిన శ్యామయ్యను ఎంపిక చేశారు. ప్రధాన సలహాదారులుగా కమ్మరి యాదగిరి, సలహాదారులుగా గడ్డిబాక్కు నరేష్‌కుమార్, తాటిపాముల రాములు, గడ్డం గోపాల్‌రెడ్డి తదితరులు నియమితులయ్యారు. ఈ సందర్భంగా కొత్త కమిటీ సభ్యులు దివ్యాంగుల సంక్షేమం కోసం కృషి చేయాలని సంకల్పించారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలం పడగల గ్రామంలో స్నేహ లేజర్ ఐ ఆర్మూర్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా 50 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా వారికి సరైన సూచనలు అవసరమైన వారికి ఉచితంగా మందులు కంటి అద్దాలు అందజేశామన్నారు.

## క్రీడాభారతి ఆధ్వర్యంలో “ఆటల పోటీలు”

**సూర్య కామారెడ్డి టౌన్**

ప్రతి సంవత్సరము కామారెడ్డిలో క్రీడాభారతి ఆధ్వర్యంలో 29-08-2025 క్రీడా దినోత్సవం సందర్భానుసారంగా నిర్వహించాల్సిన ఆటలు, ఈ సంవత్సరము కామారెడ్డి పట్టణంలో భారీ నుండి అతి భారీ వర్షాలు పడడం వలన.... దీనితో జరగాల్సినటువంటి ఆటల పోటీలకు అంతరాయం కలిగింది, భారీ వర్షాల కారణంగా ఆటల పోటీలు నిలిపివేయడం జరిగింది. ఈ సందర్భంగా క్రీడాభారతి నిర్వాహకులు ఈ ఆటల పోటీలు తిరిగి తేదీ:-21-11-2025, 22-11-2025 (శుక్రవారం, శనివారం) రోజున నిర్వహించడం జరుగుతుందని జిల్లాలోని క్రీడా మిత్రులకు తెలియజేయడం జరగుతుందని ఒక ప్రకటనలో క్రీడాభారతి సభ్యులు పేర్కొన్నారు.

## రాష్ట్ర సీనియర్ సాఫ్ట్ బాల్ మహిళల ఛాంపియన్ నిజామాబాద్

**సూర్య ఇందూర్**



ఈనెల 7 నుండి 9 వరకు గీతా విద్యాలయం క్రీడా మైదానం జగిత్యాల లో జరిగిన 12వ రాష్ట్ర సీనియర్ సాఫ్ట్ బాల్ మహిళల ఛాంపియన్షిప్ పోటీల లో జిల్లా జట్టు సెమీఫైనల్ లో సిద్దిపేట జిల్లా జట్టుపై తలపడి 12-0 పరుగుల తేడాతో గెలుపొంది ఫైనల్ కు చేరి, ఫైనల్ మ్యాచ్లో మహబూబ్నగర్ జిల్లా జట్టు పై తలపడి 03-0 పరుగుల తేడాతో విజయం సాధించి టోర్నమెంట్ ఛాంపియన్ గా నిలిచి ముగింపు కార్యక్రమం ముఖ్య అతిథి సాఫ్ట్ బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సంయుక్త కార్యదర్శి కె శోభన్ బాబు గారి చేతుల మీదుగా ట్రోఫీ మరియు పతకాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మర్కంటి గంగా మోహన్, హనుమకొండ సెక్రటరీ రాజేందర్, నల్గొండ కార్యదర్శి నాగిరెడ్డి, మెదక్ సెక్రెటరీ శ్యాంసుందర్ శర్మ, జగిత్యాల కార్యదర్శి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.జిల్లా జట్టుకు కోచ్ మేనేజర్లుగా అనికేత్ నరేష్,వినయ్, సుజాత మౌనికలు వ్యవహరించారు. ఈ సందర్భంగా జిల్లా సాఫ్ట్ వాల్ అసోసియేషన్ అధ్యక్షులు వి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ వరుస విజయాలతో జిల్లా జట్టు రాణించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ భవిష్యత్తులో మరింత మంది క్రీడాకారులను తీర్చిదిద్దుతామన్నారు.

## శుభకార్యాలలో మాజీ డిసిసిబి చైర్మన్ భాస్కర్ రెడ్డి

**సూర్య బాన్సువాడ రూరల్**



బాన్సువాడ నియోజకవర్గంలోని పలువురు ఆత్మీయుల శుభకార్యాలకు ఆదివారం మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి హాజరై చిన్నారులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.కోటగిరి మండలం కారేగం గ్రామ వాస్తవ్యులు లక్ష్మణ్ రావు మనుమరాలు, మనుమడు ( శ్రీ మనోహర్ కుమార్తె, కుమారుడు ) సాయి శృతి, శ్రీమాన్ సాయి నూతన వస్త్రధారణ మహోత్సవానికి హాజరై చిన్నారులను ఆశీర్వదించి శుభాకా ంక్షలు తెలిపారు.బాన్సువాడ పట్టణ కేంద్రం జర్నలిస్టు కాలనీలో రిపోర్టర్ శ్రీనివాస్ కుమార్తె, కుమారుడు సిరి, శ్రీకాంత్ నూతన వస్త్రధారణ మహో త్సవానికి హాజరై చిన్నారులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతోపాటు బాన్సువాడ పట్టణనాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## దేశాయిపేటలో న్యాయ చైతన్య సదస్సు

**సూర్య బాన్సువాడరూరల్**




న్యాయ సేవ దినోత్సవం సందర్భంగా బాన్సువాడ కోర్టు జడ్జి కుమారి టి.ఎస్.పి.భార్గవి ఆధ్వర్యంలో మండలంలోని దేశాయ్‌పేట్ గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆదివారం న్యాయ చైతన్య సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా జడ్జి భార్గవి మాట్లాడుతూ, అందరికీ న్యాయం,అందు బాటులో న్యాయం అనే నినాదంతో సమాజంలోని ప్రతి ఒక్కరికి న్యాయ చట్టాలపై అవగాహన కలగాలని సూచించారు.న్యాయ సేవ సంస్థ ద్వారా పేద ప్రజలు ఉచిత ప్రభుత్వ న్యాయవాదుల సేవలు,న్యాయ సలహాలు మరి యు మధ్యవర్తిత్వం ద్వారా వివాద పరిష్కారం పొందవచ్చని ఆమె వివరించారు. కార్యక్రమంలో ఎస్సై రాములు,పారా లీగల్ వాలంటీర్లు అయ్యాల సంతోష్,రామకృష్ణ రెడ్డి,మండల లీగల్ సర్వీసెస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీసీ డిక్లరేషన్ అమలు చేయాల్సిందే

**- బీసీ రిజర్వేషన్ సాధన సమితి చైర్మన్ జస్టిస్ ఈశ్వరయ్య**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ఎన్నికల సమయంలో కామారెడ్డి కేంద్రంగా కర్ణాటక సీఎంతో ప్రకటన చేయించిన విధంగా కామారెడ్డి బీసీ డిక్లరేషన్ (బీసీ డిక్లరేషన్) అమలు చేయాల్సిందేనని 42శాతం బీసీ రిజర్వేషన్ సాధన సమితి చైర్మన్ జస్టిస్ ఈశ్వరయ్య అన్నారు. ఆదివారం ఆయన స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 42శాతం రిజర్వేషన్ సాధనలో భాగంగా కామారెడ్డి (కామారెడ్డి) పట్టణంలో ఈనెల 15న నిర్వహించనున్న బీసీ ఆక్రోశ సభ సన్నాహక సమావేశాన్ని పట్టణంలోని ఆర్?అండ్?బీ గెస్ట్ హౌస్?లో ఆదివారం నిర్వహించారు. అనంతరం మీడియా మాట్లాడుతూ.. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ద్వారా స్థానిక సంస్థల ఎన్నికల్లో (లోకల్ బాడీ ఎలక్షన్స్) రిజర్వేషన్ 23 శాతం నుంచి 42 శాతానికి పెంచుతామని, విద్య, ఉద్యోగాలలో 42 శాతం ఇస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అలాగే బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేసి బీసీల అభివృద్ధి కోసం ఏడాదికి 20వేల కోట్లు ఖర్చు చేస్తామని.. ఒక్కో మండలంలో గురుకుల పాఠశాల ఏర్పాటు చేసి నవోదయ స్టాండెడ్?లో విద్య అందిస్తామని చెప్పారన్నారు. జిల్లాకు ఒక బీసీ కళాశాల ఏర్పాటు చేస్తామని, కులవృత్తులు, కుల సంఘాలకు చేయూతనిస్తామని హామీ ఇచ్చి మరిచారన్నారు. ఈ సమావేశంలో పలువురు బీసీ సంఘం నాయకులతో పాటు న్యాయవాదులు రియల్ ఎస్టేట్ వ్యాపారులు బీసీ సంఘం ప్రతినిధులు గౌడ సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తుల సహకారంతో అయ్యప్ప అన్నప్రసాదం

**సూర్య- బిక్కనూర్**



భక్తుల సహకారంతో హరిహరపుత్ర అయ్యప్ప ఆలయంలో అన్న ప్రసాద కార్యక్రమం కొనసాగించడం జరుగుతుందని,అన్న ప్రసాద సేవా సమితి అధ్యక్షులు వెంకట సుబ్బారావు చెప్పారు. ఆదివారం హైదరాబాదులోని కొంపల్లికి చెందిన మాశెట్టి శివ కుమార్ వారి తండ్రి జ్ఞాపకార్థం అయ్యప్ప అన్న ప్రసాదం కోసం15,116 రూపాయలు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయనను అన్నప్రసాద సేవా సమితి సభ్యులు శాలువాలతో సత్కరించి స్వామివారి జ్ఞాపిక అందజేశారు. అనంతరం వెంకట సుబ్బారావు మాట్లాడుతూ ఈ నెల 16 నుండి నిత్య అన్నదాన కార్యక్రమం కొనసాగుతుందని చెప్పారు. అయ్యప్ప మాల ధరించిన స్వాములతో పాటు ఇతర మాల ధరించిన స్వాములకు భిక్ష అందించడం జరుగుతుందన్నారు. దాతల సహకారంతో అన్న ప్రసాద సేవా కార్యక్రమం కొనసాగించడం జరుగుతుందన్నారు. భక్తులు పూర్తి సహకారం అందించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో అన్న ప్రసాద సేవా సమితి ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి సభ్యులు బాల్ రెడ్డి, పోతిరెడ్డి,మోహన్ రెడ్డి,బాల ప్రకాష్,శేఖర్,నవీన్ ఉన్నారు.

# ఘనంగా న్యాయ సేవల దినోత్సవం పాల్గొన్న సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి నాగరాణి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా లో ఆదివారం రోజున నవంబర్ 9న న్యాయ సహాయ సేవల దినోత్సవం సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జ్ శ్రీమతి టీ నాగరాణి ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. మాచారెడ్డి మండలం , ఘజియా నాయక్ తండాలోని రైతు వేదిక హాల్లో ఈ ప్రత్యేక సమావేశ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా సీనియర్ సివిల్ జడ్జ్ జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి శ్రీమతి నాగరాణి తో పాటు జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు నందా రమేష్ ఇతర సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని తండాలోని ప్రజలకు యువకులకు అందరికీ సమన్యాయం అందించే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు.న్యాయ సహాయ కేంద్రం, ICFAI న్యాయ కళాశాల,(IFHE), హైద్రాబాద్ మరియు కామారెడ్డి జిల్లా జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సహకారంతో, జాగృతి (జస్టిస్ అవేర్‌నెస్ ఫర్ గ్రాస్‌రూట్స్ ఇన్ఫర్మేషన్ అండ్ ట్రాన్స్‌పరెన్సీ ఇనిషియేటివ్) పథకం, 2025పై న్యాయ అవగాహన కార్యక్రమాన్ని, మహిళా manrega కార్మికులు మరియు స్వయం సహాయక సభ్యుల కోసం జాన్ సున్వై కార్యక్రమం నిర్వహించింది. ఈ కార్యక్రమం Legal services Day బాగఃగా నవంబర్ 9, 2025న తెలంగాణలోని కామారెడ్డి జిల్లా, మాచారెడ్డి మండలం, గజ్యనాయక్ తాండాలోని రైతు వేదిక హాల్‌లో జరిగింది.
ఈ చట్టపరమైన అవగాహన కార్యక్రమం ప్రతి సంవత్సరం నవంబర్ 9న జరుపుకునే జాతీయ న్యాయ సేవల దినోత్సవం నాడు నిర్వహించబడుతుంది. ఈ రోజు ఉద్దేశ్యం పౌరులందరికీ




న్యాయం సమానంగా పొందేలా చూడటం గురించి అవగాహన కల్పించడం, అలాగే లీగల్ సర్వీసెస్ అథారిటీస్ చట్టం, 1987 ప్రకారం పౌరులకు తమకు ఉండే హక్కులపై అవగాహన పెంచడం. దేశవ్యాప్తంగా, ఈ దినోత్సవాన్ని పురస్కరించుకుని లీగల్ ఎయిడ్ క్యాంపులు, లోక్ అదాలత్‌లు మరియు అవగాహన కార్యక్రమాలు వంటి వివిధ కార్యకలాపాలు నిర్వహించ బడతాయి.ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా సీనియర్ సివిల్ జడ్జి మరియు జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి శ్రీమతి టి. నాగరాణి, అలాగే కామారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నందా రమేష్, డాక్టర్ రవికుమార్ డాక్టర్ కన్నన్ మాయా సురేష్ శ్రీనివాసరావు చంద్ర సీన్ రెడ్డి ఖాన్ సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు. తన ప్రసంగంలో, DLSA కార్యదర్శి జాగృతి పథకంపై దృష్టి సారించి, మహిళలు మరియు పిల్లలు, షెడ్యూల్డ్ కులాలు (SC) మరియు షెడ్యూల్డ్ తెగలు (ST) సభ్యులు, పారిశ్రామిక కార్మికులు, ప్రకృతి వైపరీత్యాలు, హింస లేదా పారిశ్రామిక ప్రమాదాల బాధితులు, వికలాంగులు, నిర్బంధంలో ఉన్న వ్యక్తులు, నిర్దేశించిన ఆదాయ పరిమితి కంటే తక్కువ ఉన్నవారు మరియు అక్రమ రవాణా లేదా బలవంతపు శ్రమ బాధితులకు ఉచిత న్యాయ సహాయ సేవల లభ్యతను వివరించారు. లీగల్ ఎయిడ్ సొసైటీ అధ్యాపకులు మరియు విద్యార్థులు మహిళల భద్రత మరియు హక్కులపై ఒక పోస్టర్‌ను ప్రదర్శించారు. ఈ సమస్య పట్ల దేశం నిబద్ధతను నొక్కి చెప్పడానికి ఒక స్కిట్‌ను ప్రదర్శించారు. మహిళాశిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ బహుళ జాతీయ కార్యక్రమాల ద్వారా మహిళలకు అవగాహన కల్పించారు. వన్ స్టాప్ సెంటర్ – సఖి: చట్టపరమైన సహాయం, వైద్య సహాయం, మానసిక సలహా తాత్కాలిక ఆశ్రయం అందిస్తుంది. యూనివర్సల్ ఉమెన్ హెల్ప్‌లైన్ (181), 24ఐ7 అత్యవసర మద్దతు. అత్యవసర ప్రతిస్పందన సహాయ వ్యవస్థ (112): తక్షణ పోలీసు, అగ్నిమాపక లేదా వైద్య సహాయం కోసం. పని ప్రదేశాలలో లైంగిక వేధింపుల గురించి ఫిర్యాదుల కోసం ఆన్‌లైన్ వేదిక అయిన షీ-బాక్స్. జాతీయ మహిళా కమిషన్ హెల్ప్‌లైన్: 7827170170, NALSA హెల్ప్‌లైన్: 15100 ు ఉచిత చట్టపరమైన సేవలు మరియు సహాయం గురించి వివరించారు. చివరిగా, జూన్ సున్వై మహిళా MGNREGA కార్మికులు మరియు SHG సభ్యులకు, వేతనాలు, సామాజిక భద్రత మరియు భద్రతకు సంబంధించిన సమస్యలను కామారెడ్డి జిల్లా కార్యదర్శి వారు పరిష్కరించారు. ఈ కార్యక్రమం నిర్వహించుటకు IFHE మేనేజ్మెంట్ వారు నిధులు సమకూర్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జి నాగరాణి తో పాటు బార్ అసోసియేషన్ సభ్యులు న్యాయ సహాయం పొంది బాధితులు గజియా నాయక్ తండా ప్రతినిధులు ప్రజలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వెంకట పూర్ లో వరి కొనుగోలు కేంద్రం ను ఏర్పాటు

**- సొసైటీ చైర్మన్ ఏగుల నర్సింలు**

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి ప్రాథమిక సహకారసంఘం ఆధ్వర్యంలో ఆదివారం వెంకటాపూర్ అగ్రహారంలో దాన్యం కొనుగోలు కేంద్రాన్ని సబ్ సెంటర్ ను ఏర్పాటు చేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఎల్లారెడ్డి సొసైటీ చైర్మన్గ రేల నర్సింలు మాట్లాడుతూ ఈ సబ్ సెంటర్ కొనుగోలు కేంద్రానికి రైతులు ధాన్యాన్ని తరలించాలని సూచించారు కొనుగోలు కేంద్రంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని రకాలుగా సొసైటీ ద్వారా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు వరి ధాన్యాన్ని ఆరిపోవడానికి టాపర్లను కూడా అందజేస్తున్నట్లు తెలిపారు చేయాల్సిందిగా ఆయన తెలిపారు ఆయన వెంట సొసైటీ కార్యదర్శి విశ్వనాథం, సిబ్బంది మల్లేష్ సత్యం తదితరులు ఉన్నారు.

## సింగరేణి బస్ స్టాండ్ప్రజల కోసమా... లేక పార్కింగ్ కోసమా

**- ఎంపీటీసీ ఫోరం మాజీ జిల్లా అధ్యక్షులు మొల్మురి శ్రీనివాస్**

**సూర్య, సెంటినరీ కాలనీ**

ప్రజల సౌకర్యం పేరుతో సింగరేణి నిధులు ఖర్చు చేసి నిర్మించిన బస్ స్టాండ్‌లు ఇప్పుడు ప్రజలకు కాకుండా వాహనాల పార్కింగ్, వ్యాపార ప్రయోజ నాల కోసం వాడుతున్నారనే తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయని బీజేపీ నాయకులు, ఎంపీటీసీ ఫోరం మాజీ జిల్లా అధ్యక్షులు మొల్మురి శ్రీనివాస్ అన్నారు. సింగరేణి డబ్బుతో నిర్మిం చిన సౌకర్యాలు ప్రజలకు అందుబాటులో లేకపోవడం సిగ్గుచేటు అని, నిర్మాణం పూర్తయిన ప్రజలకు అందుబాటులోకి ఎందుకు తీసుకురా వడం లేదని ప్రశ్నించారు. కొత్త బస్ స్టాండ్ కోసం పాత టాయిలెట్ల ను కూల్చి వేయడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు.

## జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో ప్రభుత్వ సలహాదారు " షబ్బీర్ అలీ"

**- చివరి రోజు కావడంతో బిజీ బిజీ**

**-ఆదివారం సాయంత్రం ఐదు గంటల నుండి ప్రచారానికి తెర**

**సూర్య కామారెడ్డి టౌన్**



ఈరోజు హైదరాబాదులోని జూబ్లీ హిల్స్ ఉపఎన్నికల నేపథ్యంలో ఎర్రగడ్డ లోని జానప్రియ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన పబ్లిక్ మీటింగ్ లో పాల్గొని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గారికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు శ్రీ షబ్బీర్ అలీ , మంత్రులు దామోదర్ రాజానర్సింహా , జూపల్లి కృష్ణ రావు తదితరులు పాల్గొన్నారు .

## రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా గోల్డ్ మెడల్ అందుకున్న కదారి హాస్య రెడ్డి

**సూర్య, సెంటినరీ కాలనీ**

లయన్స్ క్లబ్ ఆఫ్-సెంటినరీకాలనీ ఉపాధ్యక్షులు లయన్ కదారి కళాధర్ రెడ్డి కుమార్తె హాస్య రెడ్డి శాతవాహన యూనివర్సిటీ ఫార్మసీ విభాగంలో ప్రతిభ కనబరచి, తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా గోల్డ్ మెడల్ అందుకున్న సందర్భంగా క్లబ్ ఆధ్వర్యంలో ఘన సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు లయన్ మేకల మారుతి యాదవ్ మాట్లాడుతూ హాస్య రెడ్డి ఫార్మసీ రంగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరచి గోల్డ్ మెడల్ అందుకోవడం మా క్లబ్‌కి, రామగిరి మండలానికి ఎంతో గర్వకారణం అన్నారు. యువతలో ఇలాంటి ప్రతిభావంతులను గుర్తించి ప్రోత్సహించడం సమాజ అభివృద్ధికి ఎంతో ఉపయో గకరం అలాగే హాస్య రెడ్డి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని మా లయన్స్ తరపున కోరుకుంటున్నామని తెలిపారు.

## రోజురోజుకు పెరుగుతున్న చలి

**- పట్టణంలో పడిపోతున్న ఉష్ణోగ్రతలు**

**-వర్షాల నుండి బయటపడకముందె... చలితో వణుకు మొదలు**

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి పట్టణంలో రోజురోజుకు చలి తీవ్రతరం అవుతున్న సమయంలో విపరీతమైన చలి పెరగడంతో రోజురోజుకు ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి ,దీంతో పట్టణంలోని చుట్టుపక్కల గ్రామంలోని ప్రజలకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు ,ఉదయాన్నే లేచి పొలంల దగ్గరికి పోయే రైతులకు, అదేవిధంగా వాకర్స్ కు , ఉదయాన్నే కూరగాయలు పాలు ఇతరత్రా చిరు వ్యాపారులకు చలి కమ్మేసి చాలా ఇబ్బంది గురవుతున్నామని ఆవేదనను తెలియజేశారు, అదేవిధంగా కొన్ని ప్రాంతాల్లో ప్రజలు చలిని తట్టుకోవడానికి మంట పెట్టుకొని కాపుకుంటున్నారు. ఇది ఇలాగానే పెరుగుతూ పెరుగుతూ చాలా ఇబ్బందుల గురిచేస అవకాశం ఉందని, వాతావరణంలో పెను మార్పులు ,రానున్న రోజుల్లో వర్షాలు పడే అవకాశాలు ఉన్నాయని ఐఎండి వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఓ ప్రకటనలో తెలిపారు

## అనుమానాస్పద స్థితిలో వృద్ధురాలి మృతి

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ ప్రతాపవాడ లోని శివాలయం పక్కన ఇంట్లో అనుమానస్పద స్థితిలో వృద్ధ మహిళ మృతి చెందిందని కాలనీ వాసులు తెలిపారు. వారి కథనం ప్రకారం... పంపరి పద్మ(70) అనే వృద్ధురాలు తన కుమారుడు అజయ్ కుమార్ తో కలిసి శివాలయం పక్కన ఒక ఇంట్లో నివసిస్తుంది. ఆదివారం సాయంత్రం ఇంట్లో నుండి దుర్వాసన వస్తుండడంతో కాలనీవాసులు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం తెలుసుకున్న హుజురాబాద్ రూరల్ సిఐ పులి వెంకట్ గౌడ్, ఎస్ఐ లు యూనస్ అలీ, రాధాకృష్ణ పోలీస్ సిబ్బందితో వచ్చి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఇంట్లో ఆమె రక్తపు మడుగులో ఉంది. ఆమె మృతి చెంది మూడు రోజులకు పైగా అయి వుంటుందని పోలీసులు అనుమానిస్తున్నారు. కాగా మృతురాలు కుమారుడు అజయ్ ఫోన్ స్విచ్ ఆఫ్ ఉండడం, అతడు కొన్ని రోజులుగా కనపడకుండా ఉండడంతో ఆమె మృతికి కారణం కుమారుడా...? లేక వేరేవారా...? అనేది పోలీసుల విచారణలో తేలాల్సి ఉంది. పోలీసులు వృద్ధురాలి మృతి పట్ల సమగ్రంగా దర్యాప్తు చేస్తున్నారు.

## ఎల్ ఎల్ బి ఉత్తీర్ణులైన పుల్లూరి రమేష్ ను సన్మానించిన మాజీ ఎంపిటిసి

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండలం మీర్జంపేట గ్రామానికి చెందిన పుల్లూరి రమేష్ ఎల్ ఎల్ బి పరీక్షలో ఉత్తీర్ణులైన సందర్భంగా ఆ గ్రామ మాజీ ఎంపీటీసీ పోశాల సదానందం గౌడ్ శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రమేష్ ను గ్రామ యువత ఆదర్శంగా తీసుకుని కష్టపడి ఉన్నత స్థానాలను సంపాదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కల్వల వెంకట్ రెడ్డి ,కేక్కర్లా తిరుపతి, ఉల్లి మల్లేష్ ,పుల్లూరి సాగర్, పుల్లూరి రాజు, పుల్లూరి సదయ్య, పుల్లూరి సమ్మయ్య, సిరికొండ కొమురయ్య, పుల్లూరి రాజయ్య ,పుల్లూరి కనకరాజు, సిరికొండ సతీష్, పుల్లూరి ప్రవీణ్ ,కోడిదల రాజు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సింగరేణి సిఅండ్ఎండి

**సూర్య, సెంటినరీ కాలనీ**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా శనివారం రాత్రి సింగరేణి సిఅండ్ఎండి నూనావత్ బలరాం నాయక్ ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కి పుష్ప గుచ్చం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.